
# నవ్వితే నవ్వండి!



- సేకరణ : వాసంతి మాఘవు.

నవ్వు నాలుగు విధాల చేటు అని ఎందుకన్నారో నాకు తెలియదు గాని, ఎప్పుడూ నవ్వుతూ సరదాగా ఉండేవారు నలుగురికి చేరువవ్వడమే గాక, ఆరోగ్యవంతులుగా ఉంటారన్నది వాస్తవం. యోగసాధన ప్రక్రియలలో కూడా ఏదైనా నవ్వు పుట్టించే విషయమును తలుచుకుని నవ్వడము కూడా వుంది. ఇలా నవ్వడమువల్ల ముఖమునందు గల నరములు తలతన్యత నుండి సడలింపబడతాయి. అనగా టెన్షన్ నుండి రిలీజ్ అవుతాయి. దీని వల్ల ముఖము ముడతలు పడడం వంటి లక్షణములు పొడచూపవు. ప్రతి చిన్న విషయానికి గాబరా పడే వారిని, పని అవుతుందో లేదోనని టెన్షన్ పడే వారిని, పనిలో పడి నిద్రాహారములు ఖాతరు చెయ్యని వారిని చూస్తే కళ్ళు లోతుకు పోయి వారి మానసిక స్థితి ఇట్టే అర్థమవుతుంది. మీరు ఏదైనా సంఘటన చూసినప్పుడు నవ్వు కలిగిస్తే, గుర్తుపెట్టుకుని సందర్భాన్ని మాకు పంపించండి. మీతో పాటు పదిమందిని నవ్వించేందుకు ఒక అడుగు ముందుకు వెయ్యండి. సరే మిమ్మల్ని నవ్వించడానికి మా ప్రయత్నం మేము చేస్తున్నాం! నవ్వితే నవ్వండి!

## ప్లాట్‌ఫారం - రేటు

గోపి : ఒరే రాముా! ప్లాట్‌ఫారం, రేటు గురించి మాట్లాడే వారు ఎవరో తెలుసా?


రాము : ఓ తెలియకేం! రైల్వే కూలీలు.

గోపి : అక్కడే పప్పులో కాలేసావ్. అమెరికాలో కూడా ప్లాట్‌ఫారం, రేటు గురించి మాట్లాడేవారున్నారు.

రాము : అవునా! ఎవరు?

గోపి : సాఫ్ట్‌వేర్ ప్రొఫెషనల్స్!

(తాతా ప్రసాద్ గారికి ధన్యవాదములతో)




Window platform : Rate $xx/HR
Unix platform : Rate $xx/HR

## ప్రార్థన

ఒక వ్యక్తి గుడిలో ప్రార్థన చేస్తూ బిగ్గరగా "దేవా! నాకు అత్యవసరమైన పని పడింది. ఓ వంద రూపాయలు కరుణించవయ్యా! నా పని పూర్తయితే, తరువాత నా సంపాదనతో నీకు చెల్లిస్తాను" అని విన్నవించుకున్నాడు. అది విన్న పూజారి "తిరిగి ఇస్తానంటున్నాడు కదా! సరే ఓ ఏభై రూపాయలు ఇద్దాం" అని మనసులో అనుకుని అతనికి ఏభై రూపాయలు ఇచ్చాడు. మరుసటి రోజు అదే వ్యక్తి తిరిగి ప్రార్థన మొదలు పెట్టాడు బిగ్గరగానే

అతనికి ఏభై రూపాయలు ఇచ్చాడు. మరుసటి రోజు అదే వ్యక్తి తిరిగి ప్రార్థన మొదలు పెట్టాడు బిగ్గరగానే "స్వామి! నాకు మళ్ళీ అవసరం పడింది. ఈసారి ఆ ఇచ్చే వందేదో నువ్వే స్వయంగా ఇవ్వవయ్యా!" అని.

## FINE FOR PARKING




కొత్తగా అమెరికా వచ్చిన ఓ ఆసామి రోడ్డు ప్రక్కన ఉన్న "FINE FOR PARKING" బోర్డు చూసి, చక్కగా పార్క్ చేసి పోయాడు. తిరిగి వచ్చేకా గాని తెలియలేదు, అక్కడ పార్క్ చేసినందుకు FINE (జరిమానా) కట్టాలని.

## డైపర్

ఒకావిడ వాళ్ళ అబ్బాయిని డాక్టర్ దగ్గరకి తీసుకొని వెళ్ళింది.

డాక్టర్ : ఏమిటమ్మా! మీ అబ్బాయిని ఇలా తీసుకొని వచ్చావ్? ఏమిటి సమస్య?

ఆవిడ : డాక్టర్‌గారూ! పిల్లవాడు గత రెండు రోజులుగా ఒకటే ఏడుపు. ఎందుకో తెలియడం లేదు.

డాక్టర్ : సరే కుర్రవాడిని ఇలా పడుకో బెట్టమ్మా! అవును ఏమిటి కడుపు కాస్త ఉబ్బినట్లుంది.

ఆవిడ : కాదు డాక్టరుగారు, అది డైపర్.

డాక్టర్ : అదేంటమ్మా అంతలా పొంగి ఉంది. ఈ డైపర్ ఎప్పుడు తొడిగావు?

ఆవిడ : రెండు రోజుల క్రితమే!

డాక్టర్ : అదేంటి అన్ని రోజులు మార్చకుండా ఎవరైనా ఉంచుతారా?

ఆవిడ : డైపర్ సంచి మీద 10 కిలోల బరువు వరకు అని ఉంది కదా డాక్టర్! ఇంకా అది 2 కిలోలు కూడా దాటలేదు.

## ఈత రాని చిట్టెలుక!

ఒకసారి కొంత మంది సాఫ్ట్ వేర్ ప్రొఫెషనల్స్ వాళ్ళు తయారుచేసిన ఒక ప్రోడక్ట్ ను వివిధ కంపెనీలవారికి ప్రదర్శించదలచి అన్ని ప్రయత్నాలు చేసుకున్నారు. సమయము ఆసన్నమైంది. వచ్చిన అధికారులకు నీరు, కోక్, జ్యూస్ వంటి పానీయములు అందజేసారు. ప్రదర్శనకు ఉపక్రమించే కొన్ని సెకన్లముందు అనుకోని విధంగా నీళ్ళు వలగడం, త్వరత్వరగా కీబోర్డ్, ఆప్టికల్ మౌస్ తీసి నీళ్ళు తుడవడం జరిగింది. తరువాత ప్రదర్శన మొదలుబెట్టి , మౌస్ కదుపుతూ ఉంటే పని చెయ్యదే! వచ్చిన అధికారులు ప్రశ్నార్థకముగా ముఖము పెట్టేసరికి - ఒక ప్రోగ్రామర్ "మౌస్ నీటిలో ఈదలేదని తెలియకపోతే ఎలా?" అంటూ మౌస్ క్రిందనున్న నీటిని తుడవడం మొదలుపెట్టే సరికి వచ్చిన అధికారులతో సహా అందరూ లాఫింగ్ క్లబ్ లో చేరారు.

*** *** ***